

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# ముగిసిన కురువృద్ధుల శకం

-పరిగిపై పెద్దాయన చెరగని ముద్ర
-పార్టీ, ప్రజలపై రెండు కళ్లు
-కొప్పులపై ఫోకస్



**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లా రాజకీయాల్లో కురు వృద్ధుల శకం ముగిసింది. 80వ దశకంలో రాజకీయ అరంగేట్రం చేసిన నేతల్లో కొప్పుల హరీశ్వర్‌రెడ్డి కన్నుమూయడంతో జిల్లాలో విషాధఛాయలు అలముకున్నాయి. అజాతశత్రువుగా, పెద్దాయనగా జనం గుండెల్లో నిలిచిపోయిన హరీశ్వర్ పరిగిపై చెరగని ముద్ర వేశారు. 1947 మార్చి 18న వ్యవసాయ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన 1972 నుంచి 77 వరకు పరిగి ఉప సర్పంచ్‌గా, 1977 నుంచి 83 వరకు సర్పంచ్‌గా పని చేశారు. 1983లో పరిగి నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి సమీప కాంగ్రెస్ అభ్యర్థి ఆహ్మద్ షరీఫ్‌పై స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. 1985లో ఎన్టీ రామారావు పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1989లో ఓడిపోయినా 1994, 1999, 2004, 2009 లో వరసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది హరీశ్వర్‌రెడ్డి జిల్లాలో తన సత్తా చాటుకున్నారు. ఒక నియోజకవర్గం నుంచి ఐదుసార్లు గెలుపొందిన ఎమ్మెల్యేలలో వికారాబాద్ చంద్రశేఖర్ సరసన కొప్పుల నిలిచారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా, టీటీడీ మెంబర్‌గా సేవలు అందించారు. 1996లో ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా, 2001లో ఉప సభాపతిగా పదవికే వన్నె తెచ్చారు. 2012లో తెరాసలో చేరి పొలిట్‌బ్యూరో సభ్యుడుగా పదవి చేపట్టారు. 2014లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి చేతిలో ఓటమి చెందారు. 2018లో కొప్పుల తనయుడు మహేశ్‌రెడ్డి తెరాస నుంచి పోటీ చేసి గెలుపొందారు. పలుమార్లు అనారోగ్యబారిన పడినా మృత్యుంజయుడుగా నిలిచిన పెద్దాయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. 50 ఏండ్ల రాజకీయ ప్రస్థానంలో 40 ఏండ్లలో ఐదుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన హరీశ్వర్‌రెడ్డి ఇటు పార్టీలోనూ, విపక్షాలతోనూ స్నేహబంధాన్ని కొనసాగించారు. ఏనాడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడక పోవడమే ఆయన విజయ రహస్యమని చెప్పవచ్చు. ఒక కన్ను నియోజకవర్గ అభివృద్ధిపైన, మరో కన్ను పార్టీ వ్యవహారాలపైన పెట్టిన ఆయన తరచూ లోటుపాట్లను సమీక్షించేవారు. కులమతాలకు అతీతంగా ప్రజలను, కార్యకర్తలను చేరదీశారు. భుజం తట్టి నేనున్నాను అనే భరోసా ఇవ్వడం ఆయనకే పరిపాటి. చాలామంది మాస్‌లీడర్‌గా పిలుచుకుంటారు. ఎప్పుడూ నియోజకవర్గ కేంద్రంలో ఉండేందుకే ఆయన ఇష్టపడేవారు. నియోజకవర్గం జనం ఆయన బలగమైతే.. భార్య గిరిజాదేవీ, తనయులు ఎమ్మెల్యే మహేశ్, అనిల్‌రెడ్డి పెద్దాయనకు పెద్ద బలం.



# కాంగ్రెస్ తొలి జాబితాలో కెఎల్ఆర్ ?

**తాండూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కేఎల్‌ఆర్‌కు కేటాయిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ తొలి జాబితాలో కేఎల్‌ఆర్ పేరు ప్రకటిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నారు. వికారాబాద్ జిల్లాకు సంబంధించి తొలి జాబితాలో కోడంగల్ రేవంత్‌రెడ్డి, పరిగి రామ్మోహన్‌రెడ్డి, వికారాబాద్ ప్రసాద్‌కుమార్‌లతో పాటు తాండూరుకు సంబంధించి కేఎల్‌ఆర్‌ను ప్రకటిస్తున్నట్లు తెలిసింది. మరో రెండు మూడు రోజుల్లో కాంగ్రెస్ తొలి జాబితాలో నలుగురి పేర్లు ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇలా ఉండగా తాండూరు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, ఆర్‌బీఎల్ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డిలు తాండూరు టిక్కెట్ ఆశిస్తూ కాంగ్రెస్‌లో చేరారు. అయితే, చివరకు తాండూరు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఎవరిని వస్తుందో వేచిచూడాల్సిందే.

# బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి

-మంత్రి సబితాఇంద్రారెడ్డి
అక్టోబర్ 1 న మీర్ఖాన్‌పేటలో ప్రభుత్వ మెడికల్ కాలేజీకి శంకుస్థాపన
-త్వరలో మండలంలో లా కాలేజీ ఏర్పాటు



లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని అన్ని ప్రాంతాలకు అన్ని వర్గాలకు సమానంగా అందిస్తు రాష్ట్రాన్ని రోల్ మాడల్‌గా నిలుపుతుందని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండలంలో రూ 2.67 కోట్ల విలువ చేసే వివిధ అభివృద్ధి పనులకు జెడ్పిచైర్పర్సన్ డా అనితా హరినాద్‌రెడ్డితో కలిసి కందుకూరు గ్రామంనుండి ఫార్మాసిటి రోడ్డు వరకు లింక్‌రోడ్ నిర్మానం, ఒపెన్‌జిం, సిసిరోడ్డు, మార్కెట్ యార్డు, అభివృద్ధి పనులకు శంకుస్తాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు, అనంతరం ఇంటి స్తలాలు లేని 300 మంది నిరుపేదలకు ఇంటి స్తలాల పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కేసిఅర్ విజన్ ఉన్న నాయకుడని సాదించుకున్న తెలంగాణ ప్రగథికి చిత్తశుద్దితో పనిచేస్తున్నారన్నారు. బిఅర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలుదేశానికి ఆదర్షంగా నిలుస్తున్నాయన్నారు. మండలాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా చేయడానికి ఉన్నత విద్యా సంస్థలను మంజూరిచేయడం జరిగిందన్నారు. లాకాలేజీమంజూరి చేయడం జరిగిందని అదేవిదంగా ఇది బిసి గురుకుల రెసిడెన్సి పాఠశాలలో ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. అదేవిదంగా మండల పరిదిలోని మీర్ఖాన్‌పేట గ్రామంలో ప్రభుత్వం మెడికల్‌కాలేజీ ఏర్పాటుకు రూ 176 కోట్ల రూపాయలు మంజూరిచేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 1 వతేదీ అధివారం రోజున మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్తాపన చేయడం జరుగుతుందన్నారు. అదేవిదంగా మండలానికి మెట్రో ట్రేన్ మంజూరి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని చూసి కేసిఅర్ నాయకత్వాన్ని బలపరుస్తు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పిచైర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డి మాట్లాడుతు చేసిన పనులు ప్రజలకు చెప్పుకోడంగర్వకారణమన్నారు. పనిచేసిన వారికి ప్రజల ముందుకు వెల్లేధైర్యం ఉంటుందని అధినాయకుడి లక్ష్యం కావాలన్నారు. కేసిఅర్ నాయకత్వంలో మంత్రి సబితారెడ్డి ప్రజా సంక్షేమే ద్యేయంగా అభిశృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారనిదానికి ప్రజల నుండి అపూర్వ స్వాగతం లబిస్తుందన్నారు. అది చూసి జీర్నించుకోలేనివారు విమర్షలకు పోతారని దానికి ప్రజలనుండి స్పందన ఉండదని తెలిపారు. ప్రజలకు కావలసింది అభివృద్ధి సంక్షేమమని అది కేసిఅర్ నాయకత్వంలోని బిఅర్ఎస్ పాలనలో లబిస్తుందని ప్రజలంగా గుర్తించారని మల్లి కేసిఅర్ పాలనకు ప్రజనుండి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

**చివరి క్షణంలో ఎంపిపి వాకవుట్**

శనివారం కందుకూరు మండలంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా వివిధ అబివృద్ధి పనులకు శంకుస్తాపనలు ప్రారంబోత్సవాలతో పాటు పేదలకు ఇంటి స్థలాల పట్టా సర్టిపికెట్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి నాయకులు ప్రజాప్రతినిదులు మాట్లాడారు. ఈ సందర్బంగా బిఆర్ఎస్‌పార్టీ ప్రతినిధులు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను పెద్దఎత్తున వినిపించారు. ఈ సంయంలో ఎంపిపి మందజ్యోతిపాండు (బిజెపి పార్టీకి చెందిన) తనకు వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని మాట్లాడుతూ.. ఇది అధికారి కార్యక్రమమయినా పార్టీ కార్యక్రమంగా మార్చారని ఈ పద్దతి సరైనది కాదంటు తన ప్రసంగాన్ని ముగిస్తు సభనుండి వెల్లిపోయారు. తరువాత సమావేశం యదావిదిగా కొనసాగింది. పేదలకు పంట్టాసర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెప్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎంఎంసి చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, మాజీ చేర్పర్సన్ వరలక్ష్మి, వైస్ ఎంపిపి జి శమంతప్రభాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ చంద్రశేఖర్, ఎంపిటిసి ఎస్ రాజశేకర్‌రెడ్డి, సర్పంచ్‌లు మల్లారెడ్డి, శమంతకమని, అర్డీఓ సూరజ్‌కుమార్, తహసీల్దార్ గోపాల్, ఎంపిడిఓ వెంకట్రాములు, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఅర్ఎస్ నాయకులు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై రాస్తారోకో

-అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే రహదారిని స్తంభింప చేసిన స్థానికులు
-మృతదేహంతో రోడ్డుపై బైఠాయింపు...ఉద్రిక్తత
-ఆందోళనకారులను చదరగొట్టిన పోలీసులు
-దాదాపు 5 కిలోమీటర్ల వరకు నిలిచిపోయిన వాహనాలు



ఆందోళకారులతో మాట్లాడుతున్న ఎసిపి రామచంద్రరావు

**శంషాబాద్ సెప్టెంబర్23, ప్రభాతవార్త :** హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై శంషాబాద్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయంలోనికి వెళ్లేందుకు వీలుగా నిర్మించిన ప్లై ఓవర్ బ్రిడ్జి అలైన్మెంట్ మార్చడం వలన రోడ్డు ఇరుకుగా మారి తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిద్ధాంతి బస్తికి చెందిన జె.యాదయ్య ముదిరాజ్ మరణించాడు. శనివారం పోస్టుమార్టం అనంతరం అతని మృతదేహాన్ని తీసుకొని వచ్చి జాతీయ రహదారిపై అడ్డంగా పెట్టి రోడ్డుపై బైఠాయించారు. సిద్ధాంతి వద్ద ప్లైఓవర్ విస్తరిస్తామని గతంలో హామీ ఇచ్చిన ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని దీనితో తరచుగా ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కొల్పోతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వారం రోజుల్లో నాలుగు ప్రమాదాలు జరిగాయని ప్రమాదాలు ఇక్కడ నిత్యకృత్యం అయిపోయాయని వారు పేర్కొన్నారు. రోడ్డుపై ప్రతి రోజు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజాప్రతినిధులకు అధికారులకు తాము శాంతియుతంగా ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న ఓ ప్రార్థన మందిరాన్ని వెనక్కు జరుపలేక అలైన్మెంట్‌ను మార్చడంతో బస్తీ వాసులు ప్రతిరోజు ప్రమాదాలతో చెలగాటం ఆడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. ఎయిర్‌పోర్టు వెళ్లే ప్రధాన రహదారిపై మృతదేహంతో సిద్ధాంతి గ్రామస్తులు బైఠాయించారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఎయిర్‌పోర్టుకు వెళ్లే దారి వాహనాలు వేగంగా వస్తుండడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. తమ ప్రాణాలు పోతున్నాయని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీనితో రంగంలోకి దిగిన శంషాబాద్ ఏసిపి రామచంద్రరావు ,ఇన్స్‌పెక్టర్ ఆర్.శ్రీనివాస్, తమ సిబ్బందితో వచ్చి వారికి నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. కిలోమీటర్ల దూరం భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో పోలీసులు ట్రాఫిక్‌ను వివిధ మర్గాల గుండా మళ్లించి స్థానికులతో చర్చించి సమస్యనుపై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని నచ్చజెప్పారు. శంషాబాద్-గగన్‌పహాడ్ వరకు భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఎయిర్‌పోర్టుకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఆందోళన కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరమోని మల్లేష్, స్థానిక నాయకులు బొబ్బిలి కిష్టయ్య, శేఖర్ ముదిరాజ్, నరేష్, శ్రీనివాస్, ఉమామహేశ్వర్, కన్నయ్య, పవిత్ర సాగర్, జి.వై ప్రకాష్ తదితరులు ఉన్నారు.



మృతదేహంతో రోడ్డుపై బైఠాయించిన బాధిత కుటుంబ సభ్యులు

# జిల్లా ఎగ్ మానిటరింగ్ కమిటీ సమావేశం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరీష్

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** రంగారెడ్డిజిల్లా ఎగ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హరీష్ సమాక్షంలో శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ.. స్టాండర్‌నడ ఆపరేషన్ ప్రోసిజర్ ప్రకారం అధికారులుందరూ అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల సరఫరా చేయబడే గోడౌన్‌ను ఈ నెల 26న సందర్శించి నివేదికను సమర్పించాలని ఆయన ఆదేశించారు. జోన్ 6కు సరఫరా దారి అయిన ప్రశాంతి పౌల్ట్రీ షాద్‌నగర్ వారిని స్టాండర్డ్స్‌ను ఎలా నిర్వహించనున్నారని, ఏ ప్రాంతం నుంచి ప్రొక్యూర్ చేయుచున్నారని తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ , జిల్లా పశు సంవర్ధఖ శాఖ, అగ్రికల్చరల్, మార్కెటింగ్, జిల్లా ఆహార భద్రత, జిల్లా లీగల్ మెట్రోలజీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రత్నాలయంలో నవదుర్గ యాగం కోసం భూమి పూజ,ధ్వజ స్థంభ ప్రతిష్టాపన



.అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయం దృశ్యం



**శామీర్‌పేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**
అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంలో ఆదివారం ఉదయం నవదుర్గ యాగం కోసం భూమి పూజ,ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 11.30గంటలకు రత్నాలయంలోని ప్రాంగణంలో నవదుర్గా యాగం కోసం భూమి పూజ, ధ్వజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించటానికి రత్నాలయం వారు అన్ని ఏర్పాట్లు చేశారు. నగరానికి సమీపంలో ఉన్న మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఎంతో ప్రసిద్ది గాంచింది. హైదరాబాద్ కేంద్రంగ ఉన్న ప్రణపం (ప్రవాస మలయాళ బ్రాహ్మణ సంక్షేమ సభ) ఆధ్వర్యంలో నవ దుర్గా యాగంను 2023అక్టోబరు 13నుంచి 15వ తేదీ వరకు తెలంగాణ అంతట అత్యంత ప్రసిద్దిగాంచిన శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సంకల్పించబడిన ఒక ప్రాచీన మహాద్భుత సాంప్రదాయక యజ్ఞం, యాగం, భూమిపూజ, ధ్వజస్థంభ ప్రతిష్టాపన ఆదివారం ఉదయం 11.30గంటలకు నిర్వహించటానికి ఏర్పాట్లు చేశారు. అయితే వచ్చే నెల 13నుంచి 15వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకున మూడు రోజుల పాటు యావద్భారత దేశానికి చెందిన తంత్రవేత్తలు, పురోహితులు, సన్యాసినులు, ముందు ఉండి కొనసాగించనున్నారు. నవదుర్గ యాగంలోని తొమ్మిది ప్రధాన యజ్ఞానలను 36హోమ కుండాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నవరాత్రి పూజలో చేసినట్టు నవవార పూజ తరువాత దుర్గాదేవి దేవత ప్రాధాన్యత నవరూపాలను మహామేరు శ్రీచక్రలోకి అవహనం చేయటం జరుగుతుందని పేర్కొన్నారు.

# కలెక్టరేట్‌లో 25న జరిగే ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 23, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం 25న జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం 25న జరిగే దాన్ని తాత్కాలికంగ రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ అమోయ్‌కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అదే రోజున జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులకు ఆ రోజు ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్, వివిధ సమావేశాలు ఉన్నందున వీటిలో అధికారులు పాల్గొననున్నందున సోమవారం జరిగే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు దూర ప్రాంతాల నుంచి అవస్తలు పడి ప్రజావాణి కోసం తరలి రావద్దని అన్నారు. దీనికి ప్రజలు సహకరించాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ కోరారు.

# బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పనున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నక్కప్రభాకర్‌గౌడ్

-మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి బాటలో నక్కప్రభాకర్‌గౌడ్ పయనం..
-త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరికకు మైనంపల్లి, నక్క సమాయత్తం..?



మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావుతో కలిసి మంత్రి కెటిఆర్‌ను గతంలో టికెట్లు ఖరారు కాక ముందు కలిసిన దృశ్యం (ఫైల్‌ఫోటో)

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 23, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మేడ్చల్ నియోజకవర్గ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ ఇక బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పనున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే మైనంపల్లి సన్నిహితునిగా ఉంటున్న మేడ్చల్ నియోజకవర్గ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ కూడ మేడ్చల్ బిఆర్ఎస్ టికెట్ ఆశించినప్పటికీ, మేడ్చల్ బిఆర్ఎస్ టికెట్ మంత్రి మల్లారెడ్డికి బిఆర్ఎస్ టికెట్ ఖరారు చేయటంతో ఆయన సైతం అసంతృప్తిలో ఉండటం, ఇటీవలనే ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి అందరి అభిప్రాయాలను నక్క ప్రభాకర్‌గౌడ్ తీసుకోవటం జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావుకు మల్కాజ్‌గిరి బిఆర్ఎస్ టికెట్ ఖరారు చేసినప్పటికీ ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్‌కు మెదక్ బిఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోవటంతో కొన్ని రోజుల నుంచి అసంతృప్తిగ ఉండి బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎలాంటి పిలుపులు రాకపోవటంతో ఎట్టకేలకు బిఆర్ఎస్‌కు ఆయన రాజీనామా చేశారు. ఇక త్వరలోనే మైనంపల్లి కాంగ్రెస్‌లో చేరటానికి కసరత్తులు ఆరంభించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరేందుకు రాజీనామా చేయటం జరిగింది. ఇక మైనంపల్లి సన్నిహితుడు నక్క ప్రభాకర్‌గౌడ్ కూడ అదే బాటలో వెళ్లనున్నట్లు స్పష్టం అవుతుంది. గతంలో బిఆర్ఎస్ టికెట్లు ఖరారు కాక ముందు పార్టీలో ఉంటూ పలు సార్లు మంత్రి కెటిఆర్‌ను మైనంపల్లి హన్మంత్‌రావు, నక్క ప్రభాకర్‌గౌడ్‌లు కలవటం జరిగిన సంగతి తెలిసిందే. ఇక బిఆర్ఎస్‌లో కొనసాగేది లేదని కాంగ్రెస్‌లో చేరటానికి రంగం సిద్దం చేసుకుని మైనంపల్లి, నక్కలు ముందుకు సాగుతున్నారు. అయితే మల్కాజ్‌గిరి, మెదక్, మేడ్చల్ స్థానాల కాంగ్రెస్ టికెట్‌లు కావాలని కాంగ్రెస్ అధిష్టానంను ఎమ్మెల్యే మైనంపల్లి కోరినట్లు సమాచారం. అయితే మరీ మల్కాజ్‌గిరి, మెదక్, మేడ్చల్‌లో కాంగ్రెస్ టికెట్‌లు వస్తాయా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు మాత్రం మల్కాజ్‌గిరి నుంచే బరిలో ఉంటానని మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని వీడేది లేదని స్పష్టం చేస్తున్నారు. మరీ ఈ నేపథ్యంలో మల్కాజ్‌గిరి నియోజకవర్గంపై మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్ మల్కాజ్‌గిరి కాంగ్రెస్ టికెట్ ఆశలు పెట్టుకుని పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మరీ మల్కాజ్‌గిరి కాంగ్రెస్ టికెట్ కోసం మైనంపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరికకు సిద్దం కావటంతో ఈ విషయం జిల్లాలో చర్చనీయాంశంగ మారింది. మరీ మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ విషయంలో కూడ హరివర్దన్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్ (జంగయ్య యాదవ్)లు ఆశలు పెట్టుకుని పనిచేస్తున్నారు. మరీ మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ నక్క ప్రభాకర్‌గౌడ్ కూడ ఆశిస్తున్నట్లు మైనంపల్లి ద్వారా కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లటంతో ఈ విషయం మేడ్చల్ నియోజకవర్గంలోనూ చర్చనీయాంశంగ మారింది. ఇక మేడ్చల్, మల్కాజ్‌గిరి నియోజకవర్గాల్లో రాజకీయ వేడి ఆరంభమైందని చెప్పవచ్చు. ఇక త్వరలోనే మైనంపల్లి, నక్క ఇరువురు వారి క్యాడర్‌తో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు స్పష్టం అవుతుంది. కాంగ్రెస్ శ్రేణుల్లో పార్టీ టికెట్ల విషయంపై ఉత్కంఠత కొనసాగుతుంది.

# ఘనంగా మంత్రి మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు



మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపి, ఎమ్మెల్యేలు

**తాండూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గనులు, భూగర్భవనరుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నేతలు, అభిమానులు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ రంజిత్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, నేతలు తదితరులు హైదరాబాద్‌లోని మంత్రి నివాసానికి చేరుకొని కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా మంత్రిని సన్మానించారు. అదేవిధంగా తాండూరు ప్రాంతం నుండి పార్టీ నేతలు, అభిమానులు తదితరులు మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అడ్డగోలుగా గంజాయి దందా

-వ్యక్తి అరెస్టు...రిమాండ్‌కు తరలింపు

**నందిగామ సెప్టెంబర్23, ప్రభాతవార్త :** గంజాయి అక్రమ రవాణాపై ఎన్ని దాడులు నిర్వహించినా హెచ్చరికలు చేసిన మండలంలో నిర్విరామంగా కొనసాగుతుందనడానికి ఈ సంఘటన నిదర్శనం..నందిగామ మండల పరిధిలో ఉన్న అయ్యప్ప స్వామి ఏరియా పరిసరాలలో తిరుగుతున్న ఓ వ్యక్తిని నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ నేతృత్వంలో పట్టుకున్నారు. ఈ నెల 22 వ తేదిన బీహారు రాష్ట్రానికి చెందిన చింటు కుమార్ సింగ్ (33) అనే సెక్యూర్టీ గార్డు తన గ్రామం నుండి తెచ్చిన గంజాయిని నందిగామ పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు అమ్మి డబ్బులు సంపాదిస్తూ మద్యం, సేవిస్తూ మూడు పువ్వులు ,ఆరు కాయలా వ్యాపారం సాగిస్తున్నాడు. ఇతన్ని పసిగట్టిన నందిగామ పోలీసులు పట్టుకొని తనఖీ చేయగా 9 ప్యాకెట్ల గంజాయి దొరికినట్లు పోలీసులు తెలిపారు. వీటిని తూకం చేయగా 8 గ్రాముల బరువు ఉండి మొత్తం 72 గ్రాముల బరువు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇతని వద్ద గంజాయి ప్యాకెట్లతో పాటు ఒక సేల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సురేష్ తెలిపారు.

## ఘనంగా వినాయక నవరాత్రి పూజలు

-పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్ సెప్టెంబర్ 23,ప్రభాతవార్త :**
శంషాబాద్ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొండపల్లిఓ జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రకాష్ గౌడ్‌తో పాటు శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్తా ,కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ గౌడ్, మండల జాగృతి కన్వీనర్ కొండ పరమేష్ గౌడ్, దీపా మల్లేష్, కోనమోల శ్రీనివాస్ గౌడ్, బుచ్చిరెడినడ, హనుమంతు, కొండా దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు ధైర్యంగా ఉండాలి



అహ్మద్‌గూడ అంగన్‌వాడీ సెంటర్‌లో మాట్లాడుతున్న 5వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్

**కీసర, సెప్టెంబరు23, ప్రభాతవార్త:**
బాలికలు ధైర్యంగా ఉండాలని దమ్మాయిగూడ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని అహ్మద్‌గూడ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా " బేటీ బచావో బేటీ పడావో " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ బాలికలను చదివిస్తే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. ఫోక్స్ యాక్ట్, చైల్డ్ లైన్, సఖి సెంటర్, బరోసా సెంటర్ అలాగే హెల్ప్ లైన్ నెంబర్ 181,100,1998లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ ప్రియాంక, వాసవి, సబిత, డిపిఓ ఉదయ శ్రీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్‌వాడీ టీచర్ అనంతలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## గణనాధున్ని భక్తి శ్రద్ధలతో పూజించాలి



దమ్మాయిగూడ సాయితిరుమల ఎన్‌క్లేవ్‌లో గణనాధున్ని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర, సెప్టెంబరు23, ప్రభాతవార్త:**
గణనాధున్ని భక్తి శ్రద్దలతో పూజిస్తే తమ కోరికలను నెరవేరుస్తాడని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు సాయి తిరుమల ఎన్‌క్లేవ్‌లో కాలనీవాసుల ఆద్వర్యంలో వినాయకునిమండపం వద్ద చిన్న పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం 11వ వార్డు కౌన్సిలర్ గురువెళ్లి వెంకటరమణ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న పిల్లలందరికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు అధ్యక్షులు చిందం మహేందర్, కాలనీవాసులు ప్రసాద్, సింహచలం, శ్రీశైలం, రమేష్, ప్రవీణ్, నాగేష్, శ్రీనివాస్, విగ్నేష్, మధు, మల్లేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకం పట్ల ఆసక్తి పెంచుకోవాలి



అవుశాపూర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన రైతులకు పండ్ల తోటల పెంపకంపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతున్న హెచ్‌వో. రేణుక.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:**
రైతులు వరికి ప్రత్యామ్నయంగా పండ్లతోటల వైపు ఆసక్తి పెంచుకోవాలని హెచ్‌వో. రేణుక అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం జాతీయ ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన సదస్సు గ్రామ సర్పంచ్ వై. కావేరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పండ్ల తోటల పెంపకానికి సబ్సిడీపై రుణాలను ప్రభుత్వం అందజేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెచ్‌వో రేణుక, పంచాయతీ కార్యదర్శి సునీత, టీఏలు ఆర్పిత, లింగం రైతులు జి. మధుసూదన్ రెడ్డి, ఏలుసాని రవి యాదవ్, కె. బాల నర్సింహ, డి. మల్లేశ్, గ్రామ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, పి. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## దివికేగిన రాజకీయ దురంధరుడు

-కుల్కచర్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి

**కుల్కచర్ల సెప్టెంబర్23,ప్రభాతవార్త :**
రాజకీయాల్లో రాటుదేలి పేద ప్రజలకు ఎంతో సేవ చేసిన రాజకీయ దురందురుడు కొప్పుల హరీశ్వర్‌రెడ్డి అస్తమించడం బాదాకరమని కుల్కచర్ల మండల బిఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గుండెపోటుతో హఠాన్మరణం చెందిన కొప్పుల హరీశ్వర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి అంతిమ సంస్కారం నిమిత్తం పరిగి మండల కేంద్రానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5సార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి పరిగి ప్రజలకు ఎనలేని సేవలు అందించారని అదే సమయంలో ఎన్నో పదవులను కూడా పొందారని తెలిపారు. తెలుగుదేశం పార్టి హాయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డిప్యూటి స్పీకర్‌గా కూడా పనిచేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూతెబందు అద్యక్షుడు పీరంపల్లి రాజు, మార్కెట్ కమిటి చైర్మన్ బృంగి హరికృష్ణ, ఉమ్మడి కుల్కచర్ల మండలానికి చెందిన ఎంపిటిసిలు, సర్పంచులు పెద్దఎత్తున తరలివచ్చిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, అభిమానులు కార్యకర్తలు డప్పు వాయిద్యాల నడుమ శొకతప్త హృదయాలతో పరిగి బయలుదేరి వెళ్లారు.



కొప్పుల హరీశ్వర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## ఘట్‌కేసర్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్

-67వ ఎస్‌జీఎఫ్ పోటీలు..8 జోన్ల నుంచి 32 జట్లు

-ప్రారంభించిన చైర్‌పర్సన్ పావని, సీఐ మహేందర్‌రెడ్డి



గురుకుల్‌లో కబడ్డీపోటీల మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
విద్యతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా మంచి గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, సీఐ మహేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో శనివారం 67వ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్, ఎంపికలు నిర్వహించారు. జిల్లాలోని 8 జోన్ల నుంచి 32 జట్లు పాల్గొనగా ఒక్కో జోన్ నుంచి 4 చొప్పున కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం. మహేందర్‌రెడ్డిలు విచ్చేసి కబడ్డీపోటీలను ప్రారంభించారు. జోనల్ సెక్రటరీ శ్రీరాములు ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 బాలుర, బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఘట్‌కేసర్, కీసర, శామీర్‌పేట్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మల్కాజ్‌గిరి, ఉప్పల్ జోన్ల నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా కబడ్డీ ఆడారు. బ్యాండ్ శబ్దాల మధ్య జోన్ల వారిగా విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించగా ముఖ్యఅతిథులు వందన సమర్పణ చేసిన అనంతరం మైదానంలో కొబ్బరికాయలు కొట్టి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులకు చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో త్రాగునీరు, భోజన వసతి కల్పించారు. అండర్-14 బాలుర విభాగంలో కీసర జోన్ జట్టు ప్రధమ స్థానంలో, శామీర్‌పేట్ జోన్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. అండర్-17 లో కీసరజోన్ జట్టు ప్రధమ స్థానం, ఘట్‌కేసర్ జోన్ జట్టు ద్వితీయ స్థానాలు సాధించాయి. విభాగంలో జట్టు ప్రథమ స్థానం, జట్టు ద్వితీయ స్థానాలు పొందాయి. జిల్లా స్థాయిలో ఉత్తమ ఆటతీరును ప్రదర్శించి ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఇంచార్జ్ శ్రీరాములు తెలిపారు. ఈసందర్భంగా సీఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తాను కబడ్డీలో రాణించి ప్రభుత్వ పోలీస్ ఉద్యోగం పొందానని పట్టుదలతో విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉత్తేజపరిచారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ అశోక్, కౌన్సిలర్లు బర్ల శశికళ దేవేందర్, కడుపొల్ల మల్లేశ్, బత్తుల నరేశ్‌యాదవ్, కుతాడి రవీందర్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, ఎస్‌జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్‌కుమార్, పీడీ ప్రభాకర్, పీఇటీ తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తొగుట పోలీసుస్టేషన్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి

## పోలీసు స్టేషన్లను సందర్శించిన అడిషనల్ డీసీపీ

తొగుట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త : తొగుట సర్కిల్ కార్యాలయం పరిధిలోని తొగుట, రాయపోల్, దౌలా_బాద్ పోలీసు స్టేషన్లను శనివారం అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఎస్. మల్లారెడ్డి సందర్శించారు. పోలీసు పరిసరా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వాటి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అయా పోలీసు స్టేషన్ల పరిధిలోని ఎస్ఐలతో అయా పోలీసు స్టేషన్ల పరిధిలో ఉన్న సస్పెక్ట్, కేడీ, డిసి, రౌడీ, షీట్స్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలీసు స్టేషన్ పరిధిలోని అనుమానితులు, కేడీలు, డీసీ, రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. తరచుగా సంబంధిత ఎస్ఐలు బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది వారి యొక్క కదలికలపై నిఘా పెట్టాలన్నారు. వారి ప్రవర్తనపై గ్రామాలలో ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలన్నారు. పరిశుభ్రత పచ్చదనంతో మంచి అహ్లాదకరమైన వాతావరణంలో పోలీసు స్టేషన్లను ఉంచాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్ఐకు, సిబ్బందికి సూచించారు. రాబోవు ఎన్నికల సందర్భంగా తరచూ గ్రామాలను పోలింగ్ కేంద్రాలను సందర్శించాలన్నారు. కార్యక్రమంలో తొగుట సీఐ కమలాకర్, ఎస్ఐలు లింగం, చైతన్యకుమార్‌రెడ్డి, రఘుపతి తదితరులు ఉన్నారు.

## కత్తి కార్తీక గౌడ్‌కు ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వాలి

**దుబ్బాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు శనివారం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... మన తెలం గాణ ఆడ బిడ్డ, బిసి బిడ్డ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ కి ఈ సారి దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వాలని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, ముఖ్యంగా మహిళల తరుపున రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, మాల్లికార్జున్ ఖార్గేలను కోరారు. ఎఐసిసి ప్రతిపాదించిన ఓబిసి ఎమ్మెల్యే క్యాండెట్ల లిస్ట్‌లో దుబ్బాక నియోజకవర్గనికి సంబందించిన కత్తి కార్తీక పేరు ఉండటం జరిగింది. దుబ్బాక ప్రజలు, కర్యకర్తలు, మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కత్తి కార్తీకకు టికెట్టు ఇస్తే మేము ఏంటో నిరూపించుకుంటామని దుబ్బాక గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయ గౌడ్, భూంపల్లి మండల ఓబిసి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రెడ్డి బోయిన శ్రీనివాస్, ఐరేని సాయితేజ్ గౌడ్, కుమ్మరి రవీందర్, నార్సింగి టౌన్ ప్రెసిడెంట్, టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నల్ శ్రీనివాస్ రావు, చాకలి నాగరాజు, పట్నం రాములు, బిక్షపతి, ఎల్లం, దేవరాజ్, గిరిబాబు, రాజు నాగిరెడ్డి, అనిల్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**నిజాంపేట, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మంగళి స్వామి (50), వెంకటయ్య (50), బత్తుత చెంద్రవ్వ(65) అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దయ హృదయంతో స్పందించి శనివారం మంగళి స్వామి కుటుంబానికి 10వేలు, ఇద్దరి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5వేల చొప్పున 10 వేలు, మొత్తం 20వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మండల కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మృతుల కుటుంబాలకు అందజేశారు. అదే విధంగా మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం కల్వకుంట గ్రామంలో నాగోమొల్ల లింగమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బక్కన్న గారి లింగంగౌడ్, జిల్లా కార్య దర్శి పంజా మహేందర్, మధుసూదన్‌రెడ్డి, నసీరుద్దీన్, జిట్టి మారుతి, బోయిన చంద్రం, మ్యాదరి రాజు, పురుషోత్తం, లక్ష్మాగౌడ్, రమావత్ వినోద్, ముత్యాల మధుసూదన్‌రెడ్డి, పల్లె రాంచంద్రగౌడ్, యాదగిరి, రవి, సులేమాన్, భాస్కర్, పాల్గొన్నారు.

## అన్నిరంగాల్లో విఫలమైన బిఆర్ఎస్ ప్రభుత్వం

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 23,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి ఆరోపించారు. శనివారం మండల పరిధి జంగరాయిలో మాట్లాడుతూ ఉచిత పథకాల పేరుతో భారాస ప్రభుత్వం మోసం చేస్తుందని, సోనియా గాంధీ దయతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, కాంగ్రెస్ పాలనలో రైతులకు ప్రతి సంక్షేమ పథకం అందించిందన్నారు. అసైన్డ్ పట్టాలున్నా రైతులకు సైతం రుణాలను అందించినట్లు పేర్కోన్నారు. ధరణి వచ్చిన నాటినుండి అసైన్డ్ భూములకు పట్టాలు, రుణాలు ఇవ్వకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, నెల్లూరు, శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్, తదితరులు పాల్గోన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు కట్టపై సిసి కెమోరాల ఏర్పాటు

**అక్కన్నపేట, సెప్టెంబరు24, ప్రభాతవార్త**
గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం పర్యావరణ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా పనులు నిర్వహిస్తున్నారని అంతే కాకుండా తమకు రావాల్సిన పూర్తి పరిహారం సైతం అందించకుండానే తమ భూములను స్వాదీనం చేసుకున్నారని గుడాటిపల్లి గ్రామానికి చెందిన బద్దం భాస్కర్‌రెడ్డి, సింగిరెడ్డి సురేందర్‌రెడ్డి, కొత్త సంజీవ్‌రెడ్డి, రాగి శివకుమార్‌లు నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌లో ఫిర్యాదు చేయగా ఇటీవల ఢిల్లీ, హైదరాబాద్‌ల నుండి అధికారులు వచ్చి సిసి కెమోరాల ఏర్పాట్లకు పనులు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు విస్తరణకు ఎలాంటి అనుమతులు లేనందున తీర్పు వెలువడేంత వరకు పనులు నిలిపి వేయాలని శనివారం రోజున గోదావరి రిజర్వాయర్(డ్యామ్) అధికారులు ప్రాజెక్టు కట్టపై కెమోరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కెమేరాల దృశ్యాలు హైదరాబాద్‌లోని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఆఫీస్‌లో కనబడే విధంగా అనుసందానం చేసినట్లు తెలిపారు.



ఎర్రవల్లి-ఇటిక్యాల రోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

## ఎర్రవల్లిని సందర్శించిన పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి

**మర్కుక్, సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం ఎర్రవల్లిని శనివారం పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా ఈఎన్‌సి సంజీవరావు, ఈఈ శ్రీనివాసరావు, డిఆర్‌డిఓ జయదేవ్‌లతో కలిసి సందర్శించారు. గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ళతో పాటు పలు అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎర్రవల్లి గ్రామం నుండి జగదేవ్‌పూర్ మండలం ఇటిక్యాల వరకు నిర్మించిన రెండున్నర కిలోమీటర్ల ఎంఆర్‌ఆర్ గ్రాంట్ బిటి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియాను గ్రామ సర్పంచ్ భాగ్యబిక్షపతి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ ప్రభాకర్, ఎంపిడిఓ ప్రవీణ్, ఎంపిఓ రాజలింగం, ఎంపిటిసి ధనలక్ష్మికృష్ణ, ఏఈ పాష, కార్యదర్శి వికాస్‌రెడ్డి, ఈసి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు చెడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**హుస్నాబాద్, సెప్టెంబరు23, ప్రభాతవార్త** ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద హుస్నాబాద్ మండలంలోని మడద, పోతారం (ఎస్), మహ్మదాపూర్, ఉమ్మాపూర్, నాగారం గ్రామాలలో వేసిన రహదారులను శనివారం రోజున రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా పరిశీలించారు. ఈ సందర్భంగా వేసిన రహదారుల నాణ్యతను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులు వేసిన రహదారులు త్వరగా చెడిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాన్నారు. ఈ రహదారుల నిరా వ్వహణను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌కు వచ్చిన సందీప్‌కుమార్ సుల్తానియాకు స్థానిక ఎంపిపి లకావత్ మానససుభాష్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు నిరుపేదలకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతు న్నారని బిజెపి మండల ఉపాధ్యక్షులు వడ్లూరి నారాయణరెడ్డి, ఉప సర్పంచ్ ఏనగంటి కనకరాజులు అన్నారు. ఎమ్మెల్యే అదేశాల మేరకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నిరుపేదలు కార్పోరేట్ అసుపత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకో వడానికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన పేదలకు అందిస్తున్నారని తెలిపారు. గ్రామానికి చెందిన జింకని కిషన్, బట్టికాడి లావణ్య కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు వడ్లూరి శేఖర్‌రెడ్డి, అన్నెబోయిన శ్రీనివాస్‌గౌడ్, బచ్చలి చిన్న యాదగిరి, బచ్చలి కనకయ్య, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విపంచి ఆడిటోరియంలో బీసీ ఐక్యవేదిక సదస్సు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** 33 శాతం మహిళా బిల్లులు బిసి మహిళల వాటా ఎంత అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ పోచబోయిన శ్రీహరి యాదవ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మజ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేలు ఏర్పాటు చేసిన సత్యశోధక సమాజం ఏర్పడ్డ సెప్టెంబర్ 24న సిద్దిపేట విపంచి కళానిలయంలో బీసీ సాధికారతపై సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలోచన పరులారా రండి సమాలోచన చేద్దాం అనే పేరుతో బీసీ ఐక్యవేదిక అధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో బీసీ నాయకులు బూర మల్లేశం, ధర్మ, ప్రశాంత్, దరిపల్లి శీను, బాలకిషన్, ఎల్లం తదితరులు మాట్లాడారు.

## గురుకుల పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి



గురుకుల పాఠశాలల సెక్రటరీకి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**కొండపాక, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
తెలంగాణ గురుకుల పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరిరంచాలని తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియెషన్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలల జాయింట్ సెక్రటరీ అనంత లక్ష్మిని హైదరాబాద్‌లోని ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా టిజిపిఎ రాష్ట్ర అధ్యక్షుడు చిట్యాల నర్సింలు ఆధ్వర్యంలో అన్ని జిల్లా కమిటీ అధ్యక్షులతో కలిసి మాట్లాడారు. పాఠశాలన్నింటికి సొంత భవనాలు నిర్మించాలని, క్రీడా మైదానలు ఏర్పాటు చేయాలని, వర్షా కాలంలో విద్యార్థులు ఈగలు, దోమాలతో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకొవాలని, విద్యార్థులు స్టేషనరీ, మెటీరియల్‌ను విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందించాలని, మినరల్ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని, చిన్న పిల్లలకు వేడి నీటి స్నానానికి సౌకర్యాలు కల్పించాలని, పూర్తి స్థాయిలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులను నియమించాలని కోరగా ఆమె సానుకులంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సానది నర్సింగరావు, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, నర్సింగరావు, అల్లిబిల్లి బాబు, సుంచు మహేష్, బాల శివ, ఎల్లయ్య, దయాకర్, స్వామి, రవీందర్, రామకృష్ణ, సభ్యులు సుంకరి బిక్షపతి, విద్యార్థుల తల్లిద ండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యపై దృష్టి సారించాలి

-చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి పిలుపు




చేవెళ్ల కస్తూర్బాయి బాలికల పాఠశాలలో విద్యార్థుల చదువు పట్ల అవగాహన కల్పిస్తున్న చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి

**చేవెళ్ళ, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**
విద్యార్థులు విద్యపైననే దృష్టి సారించాలని, తల్లిదండ్రుల నమ్మకాలను నిలబెట్టుకునేందుకు విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి సూచించారు. జిల్లా న్యాయ శాఖ అదేశాల ప్రకారం శనివారం చేవెళ్ల కస్తూర్బాయి బాలికల పాఠశాలలో విద్యార్థుల చదువు పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఆనంతరం పాఠశాలలో వసతులు సక్రమంగా ఉనాయాలేదా, అన్నం కురగాయాలు ఏలా ఉంటున్నాయని విద్యార్థులను అగిడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు న్యాయ వ్యవస్థపై కూడ అవగాహన కల్గిఉండాలన్నారు. సమాజంలో చదువు కుంటే మంచి అవకాశాలు వస్తాయన్నారు. తల్లిదండ్రులు కష్టపడి పాఠశాలకు పంపిస్తున్నారని, బాగా చదువుకుని మంచి పెరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విద్యార్థులో విద్యలో మంచి ప్రతిభ కనబరుచాలన్నారు. కష్టపడి చదువుతేనే ఉన్నత శిఖరాలను సాదిస్తార్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియోషన్ కార్యదర్శి చంద్రశేఖర్, లీగల్ హెడ్ కౌన్సిల్ కుమార్, శ్రీనివాస్, మహేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## సమాజంలో సామాజికరుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలి

-ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు ఓటింగ్‌పై చైతన్య పరచాలి

-ఏయూలో ఎన్ఎస్ఎస్ దినోత్సవంలో కలెక్టర్



ఏయూలో ఎన్ఎస్ఎస్ డేలో పాల్గొని అవార్డులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, ఏసీ అగస్త్య

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**
జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులు సమాజసేవకు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన ఎన్ఎస్ఎస్ డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా 2022-23 సంవత్సరానికి గాను ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు, కోఆర్టినేటర్లు, ప్రోగ్రామ్ అధికారులకు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ద్వారా వాలాంటర్లు సమస్యలపై ప్రజలను చైతన్య పరిచి సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని దీనిపై ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి యువతను ఓటింగ్‌పై చైతన్య పరచాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ సెల్ ద్వారా అవుషాపూర్, చౌదరిగూడ, కొర్రెముల ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లను అందజేశారు. ఉత్తమ ఎన్ఎస్ఎస్ అధికారిగా పి. నవీన్, ఉత్తమ విభాగం సమన్వయకర్తగా జి. కిరణ్ కుమార్, ఉత్తమ వాలీంటర్లుగా ఎం. సింధు, సాయిఅభిషేక్, యూనిట్ స్థాయి ఉత్తమ విభాగం సమన్వయకర్తగా జి. బాబాశంకర్, కె. కోటేశ్వరరావు, ఎం. మురళీకృష్ణ, ఉత్తమ వాటీంటర్లుగా విఘ్నేష్, భరత్‌రెడ్డి, భావన, సౌమ్య, నవ్య, ఆకర్ష్‌లకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ అమోయ్‌కుమార్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యలు ఏయూ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈకార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ బాలాజీ ఉట్ల, సీఈఓ ఎస్. నీలిమ, డీన్లు ముత్తారెడ్డి, విజయ్‌కుమార్, వసుధభక్షి, వి. శ్రీనివాస్‌రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశ, అధ్యాపకులు, వాలీంటర్లు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌కు సన్మానం

**నార్సింగి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌గా మెదక్ జిల్లాకు చెందిన బక్కి వెంకటయ్య నియా మకమయ్యారు. నార్సింగి మండలానికి చెందిన ఎంపీపీ చిందం సబిత, ఎంపీడివో ఆనందమేరీ హైదరాబాదులోని ఎంపీ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ చైర్మెన్ బక్కి వెంకటయ్యను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## అవినీతిమయం అయినా డబుల్‌బెడ్‌రూమ్ పథకం

నాయిని నరసింహారెడ్డి

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** డబుల్‌బెడ్‌రూమ్ పథకం పూర్తిగా అవినీతిమయంగా మారిందని సీపీఎం పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నాయిని నర్సింహారెడ్డి ఆరోపించారు. పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియో జకవర్గంలో నిజమైన పేదలకు కాకుండా కొంతమంది అనర్హులకు ఇళ్లు మంజూరు చేశారని విమర్శించారు. నియోజకవర్గంలోని అనేక పరిశ్రమల లో వేలాది మంది కాంట్రాక్టు కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ఇండ్లల్లో పనిచేసే వాళ్లు, ఆటో డ్రైవర్లు, మట్టిపని వాళ్లు, ట్రాక్టర్ డ్రైవర్లు ఇలా వేలాది మంది పేదలు గత అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని అన్నారు. వీరికి కాకుండ తెల్ల రేషన్ కార్డు లేని వారికి, స్థానికంగా నివాసం లేని వారికి రాజకీయ నాయకుల అండదండలు ఉన్న వారికి ఇళ్లు మంజూరు చేశారని విమర్శించారు. అనర్హులను తొలగిం చాలని, అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జయకుమార్, ఆంజనేయులు, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

## కార్పోరేషన్ చైర్మన్‌లను సన్మానించిన జడ్పీ చైర్మన్

**జహీరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ఏర్పుల నరోత్తంలను జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి శాలువా, పూలబొకేలు అందించి సత్కరిం చారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన మహ్మద్ తన్వీర్, ఏర్పుల నరోత్తంలు కార్పోరేషన్ చైర్మన్‌లుగా ప్రమాణ స్వీకారం చేసి తొలి మారు జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన సందర్భంగా జడ్పీ చైర్మన్ మర్యాద పూర్వకంగా ఇరువురు చైర్మన్‌లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## వినాయకుడిని దర్శించుకున్న మాజీ మంత్రి

**జహీరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:**
పట్టణంలోని హౌజింగ్ బోర్డులో వినాయన నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కొలువుదీరిన ప్రథమ పూజలందుకునే పార్వతీ తనయుడు లంబోదరుడిని శనివారం మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయకర్త డాక్టర్ ఎ చంద్రశేఖర్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని ఆయా కాలనీలో కొలువుదీరిన ఏకదండుడిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, కండెం నర్సింలు, గొల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

-నందిగామలో వినాయక పూజల్లో ఎంపిటిసి కొమ్ము కృష్ణ



నందిగామలో వినాయకుడికి పూజలు చేసిన ఎంపిటిసి కొమ్ము కృష్ణ,తదితరులు

**నందిగామ సెప్టెంబర్23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నందిగామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి నందిగామ ఎంపిటిసి-2 ,జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా 8,9వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి ,ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ కుందారం వెంకట్ రెడ్డి,8వ.వార్డు సభ్యులు లతా శివ కుమార్ గౌడ్,నాయకులు పిట్టెల రాములు,అగ్గి అంజయ్య గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు బంట్రపు జంగయ్య గౌడ్,వడ్ల రమేష్,అగ్గి రవి,ఏపూరి ఆనందం,కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ నర్సింలు టి.జంగయ్య,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితక్కకు ధన్యవాదములు

**నందిగామ సెప్టెంబర్23,ప్రభాతవార్త :** పార్లమెంట్‌లో మహిళా బిలు ఆమోదించే విధంగా కృషి చేసిన ఎమ్మెల్సీ కవితకు తెలంగాణ ఉద్యమనాయకురాలు,ఉమ్మడి జిల్లాల మాజీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజనల్ ఆర్గనైజర్ గడ్డం రాజ్యలక్ష్మి షాద్‌నగర్ టౌన్ జాగృతి సభ్యురాలు ఉమాదేవిలు దన్యవాదాలు తెలిపారు.ఉద్యమనేత కవితక్క పోరాట ఫలితంగానే నేడు పార్లమెంట్‌లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ సాధించినట్లు వారు పేర్కొన్నారు.ఈ రిజర్వేషన్ అమలుతో బడుగు ,బలహీన వర్గాల మహిళలు ఎంతోమంది చట్టసభలలో పాల్గొనే అవకాశం ఉంటుందని చెప్పారు.మహిళా బిల్లు దేశానికి గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు.

## గడప గడపకు కాంగ్రెస్

-6 గ్యారెంటి పథకాలు అమలవుతాయని చెప్పిన సర్పంచ్



ఆరు గ్యారంటి పథకాలను ఊరూర,ఇంటింటికి తిరిగి వివరిస్తున్న సర్పంచ్ పాండురంగారెడ్డి

**నందిగామ సెప్టెంబర్23,ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది....ఎఐసిసి అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటి పథకాలు ఖచ్చితంగా అమలు అవుతాయని మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపిన గడప గడపకు ఆరు గ్యారంటి పథకాలు కార్యక్రమంలో భాగంగా మేకగూడ గ్రామంలో ఇంటింటికి తిరిగి పథకాలను వివరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 3నేలలో ఇచ్చిన హామీలను వందశాతం అమలు అవుతాయని పేర్కొన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలను తూచ తప్పకుండా నెరవేరుస్తుందని చెప్పారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామస్థులు ఉన్నారు.

## ఉపాధ్యాయుడిని సన్మానించిన సర్పంచ్

**తలకొండపల్లి సెప్టెంబర్23,ప్రభాతవార్త :** ఇటివల ఉపాధ్యాయ ట్రాన్స్‌ఫార్‌లలో తూర్కంజాల్ నుండి జడ్పిహెచ్‌ఎస్ పడకల్‌కు వచ్చిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాందాస్ దేవుని పడకల్ సర్పంచ్ కాడమోని శ్రీశైలం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పడకల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండగ అంజయ్య, దేవుని పడకల్ హెచ్‌ఎం సురేష్ రెడ్డి,దేవుని పడకల్ ,యువకులు శంకర్,రమేష్,శీను,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



**తలకొండపల్లి సెప్టెంబర్23,ప్రభాతవార్త :** మూడు దశాబ్దాల సమస్యకు ప్రధాని నరేంద్రమోడీ చొరవతో పార్లమెంట్‌లో మరియు రాజ్యసభలో 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుని ఆమోదం తెలిపిన సందర్భంగా తలకొండపల్లి బిజెపి మహిళా మోర్చా నాయకురాలు జిల్లా నాయకులు బండి శాంత కుమారి ,మండల అధ్యక్షుడు విజయ,మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ వేణి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీకి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో శానమోని పాండు,పెరుమాళ్ల రాజు,ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్,శ్రీను,శ్రీశైలం యాదవ్,మహిళలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సమ్మెలు

**ఆమనగల్లు, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** తమ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మరోపక్క మున్సిపాలిటీ కార్మిక సంఘం చేపట్టిన సమ్మెలు విజయవంతంగా జరుగుతున్నాయి. శనివారం నాటికి అంగన్‌వాడీల సమ్మె 13వ రోజుకు చేరుకోగా మున్సిపాలిటీ కార్మిక సంఘం సమ్మె 3వ రోజుకు చేరుకున్నాయి. మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు, బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం సమీపంలో పారిశుధ్య కార్మికులు శిబిరాలను ఏర్పాటు చేసుకుని సమ్మెలు చేస్తున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికుల సమ్మెలో శర్ఫోద్దిన్, నర్సోజీ, నల్లబోలు సాయిరాం, రాములు, మహేశ్‌యాదవ్, సురేష్, నరసింహ్మా, ప్రశాంత్, దశరథ్, నార్య, గోపి, చిన్న, పట్టాభీ, చిట్టిబాబు, హంసమ్మ, కొమ్ము యాదమ్మ పాల్గొనగా, అంగన్‌వాడీల సమ్మెలో పద్మ, అలివేలు, రాజ్యలక్ష్మి, సంధ్య, లక్ష్మమ్మ, శాంతమ్మ, అలివేలు, రజిత, నాగశిరోమణి, స్వరూప, సువర్ణ, అంజమ్మ తదితరులు ఉన్నారు.



ఆమనగల్లులో సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు



తలకొండపల్లి మండలంలో దీక్ష చేస్తున్న అంగన్‌వాడీలు



జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో అంగన్‌వాడి కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేస్తున్న నాయకులు



అంగన్‌వాడీల దీక్ష విరమింప చేస్తున్న నాయకులు.



అంగన్‌వాడీలకు మద్దతు ప్రకటించిన బీఎస్పీ ఇంఛార్జి కొమ్ము శ్రీనివాస్ యాదవ్

# అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తలకొండపల్లి మండలంలో...**

**తలకొండపల్లి సెప్టెంబర్23,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్ల ఆయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో చేపటిన రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం రూ.26 చేసి పెన్షన్,ఈఎస్‌ఐలను మంజూరు చేయాలంటూ పలు డిమాండ్‌లను వ్యక్తం చేశారు.రిటైర్ టీచర్లకు 10లక్షల,ఆయాలకు రూ.5లక్షలు బెనిఫిట్స్ ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి సెక్టర్ యూనియన్ నాయకురాలు యాదమ్మ,చంద్రకళ,స్వరూప,నస్రీన్,వసంత,రాజమణి కమల, దేవి,భాగ్యలక్ష్మి,శైలజ,పద్మ ఆయాలు శ్రీదేవి,మంజుల ,సుజాత,సుధారాణి,సరిత,గౌరమ్మ,తదితరులు ఉన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో..**

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 23,(ప్రభాతవార్త):** గత 13 రోజులుగా చేపట్టిన రిలే నిరహార దీక్షలను శనివారం అంగన్‌వాడి క్యాకర్తలు విరవమింప జేశారు. ఈ సందర్భంగా ఏఐటీయుసి, బికెఎంయు, సిఐటీయు నాయకులు అంగన్‌వాడి కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరవమింపజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడి కార్యకర్తలపై ప్రభుత్వ మొండి వైకరి సరికాదని అన్నారు. అంగన్‌వాడి కార్యకర్తలు దీక్షలో ఉంటే మిని అంగన్‌వాడి కేంద్రాల ద్వార అనర్హులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారని అన్నారు. దీంతో నిజమైన లబ్దిదారులు ఎంతో నష్టపోయారని వారు పెర్కోన్నారు. అంన్‌వాడి కార్యకర్తలు తమ న్యాయమైన కోరికలను కూడ ప్రభుత్వం తీర్చలేని పరిస్థితిలో ఉందని ఆవేన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అంగన్‌వాడి కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, సిఐటీయు మండల ఇంచార్జ్ గోపాల్, ఏఐటీయుసి నాయకుడు నర్సింహాదాసు, అంగన్‌వాడి కార్యకర్తలు సంగీత, ఊర్మిళ, వెంకటమ్మ, భారతి, భాగ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గు మండలంలో...**

**కొందుర్గు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** తమ హక్కుల సాధన కోసం ఎన్నో కష్టాలు పడుతూ 13 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని వెంటనే ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి సంఘం నాయకులను చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కారించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడీలు ధర్నా శిబిరాలను సందర్శించి నిరహార దీక్షలో ఉన్న వారికి నిమ్మరసం ఇచ్చి విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి రాయికంటి గోపాల్, యూనియన్ నాయకురాలు మామిని వినోద, అరుణ, టి.మాణెమ్మలతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలంలో..**

**కడ్తాల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** అంగన్‌వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని బీఎస్పీ కల్వకుర్తి ఇంఛార్జి కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం కడ్తాల్ మండల కేంద్రంలో అంగన్‌వాడి టీచర్లు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజు, నరసింహ, మహేష్, అంగన్‌వాడి టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# దళితుల రాతలను మార్చిన మహోన్నతుడు కెసిఆర్

-బిఆర్ఎస్ అధ్యక్షుడు కంబాల పరమేష్, జడ్పీటిసి దశరథ్‌నాయక్



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్ జడ్పీటిసి దశరథ్‌నాయక్

**కడ్తాల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** దళితబంధుతో దళిత వాడల్లో వెలుగులు నింపుతున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కల్వకుర్తి నియోజకవర్గం దళిత సోదరులు జీవితాంతం రుణపడి ఉండాలని కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్, జడ్పీటిసి దశరథ్‌నాయక్‌లు పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గానికి 120 కోట్ల విలువ గల 1200 యూనిట్లు ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఎల్లప్పుడు బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచి, మళ్లీ భారీ మెజార్టీతో కెసిఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి రావడానికి దళితులు అందరు కూడా కృషి చేయాలని కోరారు. దళితబంధు నిరంతర ప్రక్రియ. ఎవరు కూడా ఎలాంటి ప్రలోభాలకు, అసత్య ప్రచారాలకు లొంగకుండా, అసహనానికి గురి కావద్దని పిలుపునిచ్చారు. ఎప్పటికైనా ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఖచ్చితంగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ కాకుండా ఏ రాజకీయ పార్టీ కూడా ఇలాంటి పథకాలను తీసుకొచ్చే అవకాశాలు లేవు. కన్నతల్లిలాంటి పార్టీని కంటికి రెప్పలా కాపాడుకోవాలని కోరారు. దళితబంధు అనేది ఒక పథకం మాత్రమే కాదు, దళితుల అభ్యున్నతి కోసం సాగే ఉద్యమం. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధు దళితులకు వెలుగు చూపుతున్నది. దేశంలోనే ఎక్కడా లేదని విధంగా సీఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పథకంతో అణగారిన దళితుల జీవితాల్లో విప్లవాత్మక మార్పునకు అడుగులు పడుతున్నాయి. దళిత కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయి. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, మండల రైతు సమన్వయ కన్వీనర్ జోగువీరయ్య, ఎంపిటిసిలు ప్రియా రమేష్, సర్పంచ్‌లు సులోచన సాయిలు, ఉపసర్పంచ్‌లు కదారి రామకృష్ణ, సీనియర్ నాయకులు ముత్తికృష్ణ,కుమార్‌గౌడ్, దేవులా గిరి, అంజి, సురేష్ పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్లకు ఇచ్చిన చెక్కులు చెల్లడం లేదు

- షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌కు విన్నపించిన బాబర్‌ఖాన్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో ఆన్‌లైన్ ద్వార టెండర్లు పొంది వాటిని పూర్తిచేసిన కంట్రాక్టర్లకు ఇచ్చిన చెక్కులు సంవత్సరమైన చెల్లడం లేదని, ఇలా చెల్లని చెక్కులతో కాంట్రాక్టర్లు ఆగమైపోతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్ అన్నారు. ఈ విషయమై తక్షణమే చర్యలు చేపట్టి కాంట్రాక్టర్లకు తగిన న్యాయం చేయాలని శనివారం షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో కమీషర్‌కు బాబర్‌ఖాన్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆన్‌లైన్ ద్వార టెండర్లు పట్టి వాటిని సకాలంలో పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు చెక్కులు ఇస్తున్నారు కానీ అవి సంవత్సరమైన మారకపోవడంతో చేసిన పనులకు డబ్బులు రాక కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్లను దక్కించుకున్న కాంట్రాకర్టపై అధికారులు, ప్రజాప్రతినిధులు పనులు త్వరగా చేయాలని ఒత్తిడి తీసుకువస్తారు కాని చేసిన పనులకు డబ్బులు ఆలస్యం వస్తే ఎలా అని ఆయన ప్రశ్నించారు. బిల్లుల విషయంతో ఆలస్యం అవుతుండటంతో చేయాల్సిన పనులను సహితం నిలిపివేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఇకనైనా సంబంధిత పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించేవిధంగా చూడాలని, లేదంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ వినతి పత్రాన్ని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు, ఆర్థిక శాఖ మంత్రి హారీష్‌రావుకు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, మీడియాకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

## విద్యుత్‌ఘాతానికి ఇద్దరు మృతి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** విద్యుత్‌ఘాతానికి వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మృతి చెందిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు...ఉప్పరిగూడ గ్రామ పరిధిలో శుక్రవారం అర్థరాత్రి టిప్పర్‌లో మట్టిని అన్‌లోడ్ చేస్తున్న సమయంలో హైడ్రాలిక్‌ను ఎత్తగా పైన ఉన్న 11కెవి విద్యుత్ వైర్లకు తగిలింది.క్లీనర్ అందుగుల అబ్బయ్య (33) టిప్పర్ వెనకభాగంలో డోర్ తీయడానికి పట్టుకొగ విద్యుత్‌ఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు.చికిత్స నిమిత్తం అతన్ని ఉస్మానియా అసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుడు అబ్బయ్య సోంత గ్రామం నల్లగొండ జిల్లా, చింతపల్లి మండలం, గడియగౌరారాం గ్రామానికి చెందినట్లు గుర్తించారు.ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**మరోక ఘటనలో...**

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని దండుమైలారం గ్రామానికి చెందిన గుండ్లపల్లి రాజశేఖర్ (29) అనే వ్యక్తి శనివారం ఉదయం పోలాల వైపు కాలినడకన వెళ్తున్న సమయంలో ఓ పంచార్ షాపు పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్‌కు కాలు తగిలి విద్యుత్‌ఘాతంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ మేరకు కేసు ధర్యాప్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

## అన్నదానానికి సహాయం అందజేత



ఉత్సవ కమిటి సభ్యుల పదివేల రూపాయలు అందజేస్తున్న జడ్పీటిసి దశరథ్‌నాయక్, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా

**కడ్తాల్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో చండీశ్వర యువజన సంఘం (కురుమ)ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్టు నుండి పదివేల రూపాయలు కడ్తాల్ మండల జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్, ట్రస్టు ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్,వైసిపి ఆనంద్, మండల రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, ఉపసర్పంచ్ రామకృష్ణ చేతుల మీదుగా వీరయ్య, ఉపసర్పంచ్ రామకృష్ణ చేతుల మీదుగా 10 వేల రూపాయలు అందజేశారు. అందరు భక్తి మార్గంలో నడవాలని ఆధ్యాత్మిక చింతన సమాజానికి ఎంతో అవసరమని అదేవిధంగా నిమజ్జన కార్యక్రమాన్ని దిగ్విజయంగా ఎలాంటి అవాంఛనీయమైన కార్యక్రమాలకు తావు ఇవ్వకుండా పూర్తి చేసుకోవాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగూరి రాములు, క్యామ మహేష్, శ్రీను, వెంకటేష్, చేగూరి మహేష్, కుకుట్ల శ్రీను, నాగరాజు,క్యామ శ్రీకాంత్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



ఐక్యత ఫౌండేషన్ సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న చందునాయక్

**ఆమనగల్లు, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** క్రమశిక్షణ, అంకితభావం విద్యార్థుల ఉన్నత స్థితికి దోహదపడుతుందని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చందునాయక్ అన్నారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుండే కలలు కనాలని వాటి సాధికారికతకు ప్రణాళిక రచించుకుని అందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తకుంటతండాకు చెందిన కేతావత్ గణేశ్‌కు తమిళనాడు రాష్ట్రం చెన్నై ఇండియన్ మారిటైమ్ యూన్సివర్సిటీలో మెరైన్ ఇంజనీరింగ్ బ్యాచ్‌లో సీటు వచ్చింది. గణేశ్‌కు ఆర్థిక సమస్యలు ఎదురుకావడంతో ఐక్యత ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. దీంతో ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. సహాయాన్ని శనివారం చందునాయక్ చేతుల మీదుగా గణేశ్‌కు అందజేశారు. ఇంజనీరింగ్ విద్యలో ప్రతిభ చాటి జన్మభూమికి పేరు తీసుకురావాలని చందునాయక్ ఆకాంక్షించారు. ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ చంద్రశేఖర్, అభినవ్‌రెడ్డి, కొండల్‌యాదవ్, సుఖ్‌జీవన్‌రెడ్డి, కంది మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మిలాద్‌ఉన్‌నబీ ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ మహేందర్‌రెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** వచ్చే మిలాద్‌ఉన్‌నబీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం సాయంత్రం ముస్లీం మతపెద్దలు, నాయకులతో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ మిలాద్‌ఉన్‌నబీ పండుగను శాంతియుతంగా నిర్వహించుకునేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. మిలాద్‌ఉన్‌నబీ పండుగ రోజు చేసే కార్యక్రమాలను మతపెద్దలు సమావేశంలో తెలియజేశారు. ర్యాలీ నిర్వహించే సమయంలో ప్రశాంతంగా కార్యక్రమం నిర్వహించుకొని ప్రజలకు ఇబ్బందులు రాకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఘట్‌కేసర్, ఎదులాబాద్, అంకుశాపూర్, మర్రిపల్లిగూడల నుంచి మతపెద్దలు హాజరయ్యారు. ఈసమావేశంలో ఎస్ఐలు అశోక్, శేఖర్, ముస్లీం మతపెద్దలు సయ్యద్‌అబ్దుల్ అజీజ్, నబీ రజ్, షానూర్ సయ్యద్, ఎస్‌కె.షరీఫ్, ఎస్‌కె. మక్బూల్‌షరీఫ్, ఎండి.ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## కారు, స్కూటీ ఢీకొని వ్యక్తి మృతి

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏర్వగూడ గ్రామ శివారులో కారు, స్కూటీ ఢీకొనడంతో అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏర్వగూడ గ్రామానికి చెందిన ముత్తంగి శ్రీశైలం (45) శంకర్‌పల్లికి వచ్చి తిరిగి గ్రామానికి వెళుతుండగా ఫామ్ ఎస్కోటిగా నుంచి వేగంగా వస్తుండగా కార్ ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శంకర్‌పల్లి పోలీసులు తెలిపారు.

# గణనాథులకు ప్రత్యేక పూజలు



గణపతి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్



గణనాథుని పూజలు చేస్తున్న ఎస్సై బల్‌రాంనాయక్, కౌన్సిలర్ కమటం రాధమ్మవెంకటయ్య దంపతులు



ఆమనగల్లులోని సాయినగర్ కాలనీలో అన్నదానం చేస్తున్న ఉప్పల రాములు శ్రీకాంత్‌సింగ్

**కొత్తూర్ పురపాలికలో....**

**కొత్తూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** విఘ్నాలను తొలగించి జ్ఞానాలను ప్రసాధించే దేవుడు మహాగణపతి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ అన్నారు. కొత్తూర్ పురపాలికలో శ్రీవినాయక వెజిటేబుల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీరమోని దేవేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ.... భారతీయ సాంప్రదాయ పండుగలలో అతి ముఖ్యమైన పండుగ వినాయక చవితి ఈ పండుగను భారతదేశంలోని ప్రతి ఒక్కరు నియమనిష్టాలతో అతి పవిత్రంగా 9 రోజులు గణపతికి నిష్టగా పూజలు నిర్వహిస్తారన్నారు. వినాయకుడికి భక్తిశ్రద్దలతో నిష్టగా పూజ నిర్వహిస్తే మనుషుల యొక్క విఘ్నాలను తొలగించి జ్ఞానాలను ప్రసాదిస్తారని భారతీయుల యొక్క నమ్మకం అందుకే భారతీయులు ఏ కార్యక్రమం చేపట్టిన ముందుగా వినాయకుడికి పూజలు నిర్వహిస్తారు. చేసే పనిలో ఎలాంటి అటంకాలు కలవకుండా చూసుకోవాలని దేవుని వేడుకుంటారని వివరించారు. ప్రతి ఒక్కరు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో అందరూ గడపాలని గణపతిని మనసారా వేడుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో పిట్టల బాల్‌రాజ్, ఇప్పల్లి రమేష్, ఇప ల్ల క్రిష్ణ య్య, పూసల చందు, ఎర్కల పోచయ్య, ఎంబడి నర్సింహ్మా, మాణెయ్య, పెంటమ్మ, శివ, కట్రావత్ రూకాలి తది తరులు ఉన్నారు.

**ఆమనగల్లు మున్సిపాలిటీలో..**

**ఆమనగల్లు, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్తుల నిత్యపూజలతో గణనాథుడు విరజిల్లుతున్నారు. శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, కౌన్సిలర్ కమటం రాధమ్మవెంకటయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ఆమనగల్లు పట్టణంలోని సాయినగర్ కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుని సన్నిధిలో శనివారం బీఆర్‌ఎస్ పార్టీ నేత ఉప్పల రాములు అన్నదానం చేశారు. కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్‌సింగ్, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమనగల్లు ఎస్సై బల్‌రాంనాయక్, ఏఎస్ఐ యాదయ్యలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. గణనాథుని సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎస్సై బల్‌రాంనాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్థులు కమటం బాలయ్య, దావ ధనంజయ్య, దావ అనంతరాములు, యాదగిరి, సూర్యనారాయణ, దేవరశెట్టి మహేశ్, బాలకిష్టయ్య, రవి, కిష్టయ్య, పర్వతాలు, శ్రీకాంత్, గణేశ్ ఉన్నారు.

**కొందుర్గు మండలంలో...**

**కొందుర్గు, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** ప్రతి ఒక్కరూ భక్తి భవాని పెంపొందించుకున్నప్పుడే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉంటారని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రేగడిచిల్కమర్రి గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో ప్రతిష్ఠించిన అన్ని గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అలాగే గ్రామస్థులు ఎంతో పవిత్రంగా కొలిచే మారెడ్ చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పాడి పంటలు బాగా దిగుబడి రావాలని రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆది దేవుడైనా వినాయకుడి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఆగీరు రవికుమార్‌గుప్త, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి జితేందర్‌రెడినడ, ఎస్సీ సెల్ జిల్లా వైస్ ఛైర్మన్ బొట్టు శ్రీను, నాయకులు రమేష్, పైల్మాన్, బాలరాజు, రాంచందర్, నర్సింలు, హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, రవి, రాజు, రాకేష్, శేఖర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



గణనాథుని పూజలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ ఆకుల యాదగిరి



వినాయక పూజలో పాల్గొన్న వీర్లపల్లి శంకర్ తదితరులు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి




విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మైబెల్లి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఇబ్రహీంపట్నం ఎస్ఐ మైబెల్లి సూచించారు. శనివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని వాసవి, కార్తికేయ కళాశాలల్లో సైబర్ నేరాలపై విద్యార్థులకు ఇబ్రహీంపట్నం పోలీసులు అవగాహన కల్పించారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు ధూరంగా ఉండి బాగా చదివి తల్లిదండ్రుల కళలను నెరవేర్చాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులను నమ్మరాదన్నారు. సైబర్ మోసాలకు గురైతే 1930 కు లేద 100కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఆన్‌లైన్ ద్వార ఆకతాయిలు మహిళలలను వేదింపులకు గురిచేస్తే 8712662662కు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, పిసి బాబురావ్, మహిళా పోలీస్ మీనాకుమారి తదితరులున్నారు.

## సమ్మె నోటీసు అందజేసిన ఆశావర్కర్లు



ఎంపిడిఓ మహేష్‌బాబుకు సమ్మె నోటిసు అందజేస్తున్న ఆశ వర్కర్లు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త):** ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశ వర్కర్లు శనివారం ఎంపిడిఓ మహేష్‌బాబుకు సమ్మె నోటిసు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఈ నెల 25వ తేది నుంచి సమ్మెలో పాల్గొననున్నట్లు జిల్లెడు చౌదరిగూడ ఆశ వర్కర్లు తెలిపారు. ప్రభుత్వం వెంటే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. సమ్మె నోటిసు అందించిన వారిలో అనురాధ, రామనుజమ్మ, అనసూయ, జయమ్మ, యాదమ్మ, రాములమ్మ, రాణి తరితరులు ఉన్నారు.

## శరవేగంగా కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్

**కొత్తూర్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీలో గల్లిగల్లికి సీసీ రోడ్లు నిర్మిస్తున్నారు. దీంతో కాలనీలో కొత్త శోభను సంతరించుకుంటున్నాయి. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలో స్టేషన్ తిమ్మాపూర్ రైల్వే కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, బ్యాగరి ప్రసన్నలతయాదయ్య, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, రాఘవేందర్‌యాదవ్, నరసింహ్మారెడ్డి, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి
### -సిఐ వెంకటేశ్వర్లు వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ వెంకటేశ్వర్లు

**ఆమనగల్లు, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** ఇతరులకు ఇబ్బందులు కల్గకుండా అన్ని వర్గాల ప్రజలు శాంతి యుతంగా పండుగల వేడుకలు జరుపుకోవాలని ఆమనగల్లు సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. మతసామరస్యానికి పండుగలు వేదికగా నిలవాలని ఆయన సూచించారు. మిలాద్ ఉన్ నబీ పర్వదిన వేడుకల నేపథ్యంలో ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై బల్‌రాంనాయక్ అధ్యక్షతన శనివారం శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి సిఐ వెంకటేశ్వర్లు హాజరై పలు సలహాలు, సూచనలు అందజేశారు. సమావేశానికీ పట్టణ మత పెద్దలు, యువకులు హాజరైనారు. ముస్లీం మతపెద్దల ఆదేశానుసారం మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు అక్టోబర్1న జరుపుకుంటున్నట్లు ఆమనగల్లు ముస్లీం కమీటీ పెద్దలు తెలిపారు. ఊరేగింపు సమయంలో పాటించవలసిన నియమాలను పోలీసులు వివరించారు. ప్రతి ఏడాది లాగే ఈఏడాది కూడా మిలాద్ ఉన్ నబీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ర్యాలీ సంధర్భంగా ఎక్కడ ఎక్కడ సమస్యలు ఎదురౌతున్నాయో ముస్లీం పెద్దలు పోలీసుల దృష్టికీ తీసుకువచ్చారు. ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా శాంతియుతంగా జరుపుకోవాలన్నారు.

## అంగన్‌వాడీ ,హెల్పర్స్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అండ : బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్



శంషాబాద్ అంగన్‌వాడీ సమ్మె మాట్లాడుతున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**శంషాబాద్ సెప్టెంబర్23,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అంగన్‌వాడీ టీచర్లు ,హెల్పర్లను వెంటనే పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శంషాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్‌లకు మద్దతుగా శనివారం ఆయన నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామిని వెంటనే నిలబెట్టుకోవాలని వీరికి గౌరవ వేతనం కాకుండా నెల జీతం ఇవ్వాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, పెద్ద గొల్కొండ సర్పంచ్ కాముని బాయి లక్ష్మయ్య, పెద్దతుప్ర తండా గ్రామ సర్పంచ్ అస్లి రాములు నాయక్, శంషాబాద్ మండల ఉపాధ్యక్షులు కొటేష్ గౌడ్, శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# 50 తండాలకు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం
### - పాలమూరు ట్రస్టు ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు.

**షాద్‌నగర్, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ నియోజకవర్గంలో చాలా తండాల్లో తాగునీటికి సరియైన వసతులు లేక బోరు నీటినే తాగుతున్నారని, ఆయా తండాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించి వారికి శుద్దమైన తాగునీరు అందించడానికి పాలమూరు ట్రస్టు ఆధ్వర్యంలో మరో పథకాన్ని తీసుకుస్తున్నామని పాలమూరు ట్రస్టు ఛైర్మన్ పాలమూరు విష్ణువర్దన్‌రెడ్డి తెలిపారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు 50 తండాల్లో ఈ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలిపారు. సుమారు 250 నుంచి 300 మంది ఉన్న తండాల్లో ఆయా గ్రామాల యువత రాజకీయాలకు అతీతంగా ఒక కమిటీ వేసుకొని తమ గ్రామానికి వాటర్ ప్లాంట్ అవసరమని ఒక ధరఖాస్తు తమకు అందజేయాలని అనంతరం వారి ధరఖాస్తును పరిశీలించి ఆయా గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని ఆయన వివరించారు. సుమారు 3.5లక్షలతో ఒక సొంత గదితో పాటు ప్లాంట్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు తండా వాసులే స్థలాన్ని చూపించాలని, మిగత కార్యక్రమాలు ట్రస్టు చూసుకుంటుందని, ఆగ్రామ ప్రజలకు మంచినీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు. వాటర్ ప్లాంట్ నిర్వహాణ ఒక సంవత్సరం పాటు ట్రస్టు చూసుకుంటుందని అనంతరం బిందెకు ఒక రూపాయి నిర్వాహణ ఖర్చు నామమాత్రంగా పెట్టి ఆ దబ్బుతో గిరిజన తండాలోని ఎవరికైనా నిర్వహాణ బాధ్యతలు అప్పజెప్పి ఆ డబ్బు వారే తీసుకునేవిధంగా రూపకల్పన చేస్తున్నామన్నారు. ప్రభుత్వం గానీ ఇతర ఏజెన్సీ సంస్థలు గాని, గ్రామ సర్పంచి గాని ప్లాంట్ నిర్వహాణ చేపడితే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారికే ప్లాంట్ అప్పచెప్తామని అన్నారు. ఈ కార్యక్రమాలను నియోజకవర్గంలోని దొంతికుంట తండా, పుల్చర్ల కుంట తండా, కడియాల కుంట తండాలలో లాంఛనంగా ప్రారంభిస్తామని ఆయన మీడియాకు వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు అమడపురం నర్సింహ్మా, నర్సింహ్మాయాదవ్, ఇస్నాతీ శ్రీనివాస్, సుధాకరప్ప, మోహాన్‌సింగ్, లష్కర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# పాఠశాల అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలి
### -విద్యార్థులు తమ వ్యక్తి గత వివరాలు పంపించొద్దు
### -చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ సూచన



హిమాయత్‌నగర్ జిల్లా పరషత్ హై స్కూల్‌లో షీ టీమ్స్‌పై అవగాహన సదస్సులో పలు సూచనలు చేస్తున్న చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ

**చేవెళ్ళ, సెప్టెంబరు 23, ప్రభాతవార్త** పాఠశాల విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలని, తమ వ్యక్తి గత వివరాలను ఎవరికి పంపించోద్దని చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ సూచించారు. శనివారం మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్ జిల్లా పరషత్ హై స్కూల్‌లో విద్యార్థినులకు షీ టీమ్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల డివిజన్ షీ టీం ఎఎస్ఐ పద్మ మాట్లాడుతూ విద్యార్థులకు ఏదైన ఆపదవస్తే దయల్ 100కి, సైబర్ నేరాల గురించి 1930కి, బాల్యవివాహాలు లేదా చిన్న పిల్లలకి ఏదైనా ఇబ్బంది కల్గితే 1098కి పిర్యాదు చేయాలన్నారు. అన్‌లైన్ గేమ్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. సోషల్ మిడియాలో ఓటిపి, ప్రాడ్స్ ఎక్కువగా జరుగుతుంటాయన్నారు. విద్యార్థినుల పట్ట ఎవరైన అసభ్యకంగా ప్రవర్తిస్తే తమను సంప్రదించాలన్నారు. విద్యార్థినులు, అమ్మాయిలు వాట్స్ ఆప్, ఇన్‌స్ట్రాగ్రామ్‌లు పోటోలను పెట్టుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరు అవగాహనతో మసలుకోవాలన్నారు. విద్యార్దినులను ప్రేమ పేరుతో వేదింపులకు గురి చేస్తే బాలికలు సైబరాబాద్ షీటీం పోన్ నంబర్ 9490617444కు సమాచారం అందించాలన్నారు. పిర్యాదు చేసిన వివరాలను గోప్పంగా ఉంచుతామని, బాలికలు దైర్యంగా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయంపై పిర్యాదు చేస్తే న్యాయం చేసేందుకు షీటీం ఉందన్నారు. మహిళల భద్రతకు సైబరాబాద్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నామన్నారు. మహిళల, బాలికల భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీసులకు సహకరించాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో, పాఠశాలల్లో వేదింపుకు పాల్పడుతున్న వారిపై పిర్యాదును దైర్యంగా చేయాలన్నారు. పిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచి నిందితులపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమలో షీటీం పోలీసులు మల్లేష్, రవీందర్, రేష్మా, వైద్యనాద్, మాలతీ, పాఠశాల హెచ్‌ఎం ఆనంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడిన గత ప్రిన్సిపల్ జీవన్‌పై కేసులు నమోదు చేయిస్తా
### -హోలిమెరి (హిట్స్)విద్యాసంస్థల చైర్మన్ వరప్రసాద్‌రెడ్డి

**పూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కళాశాలలో అక్రమాలకు పాల్పడిన గత ప్రిన్సిపల్ జీవన్, లైబ్రెరియన్ వెంకటేశంలపై కేసులు నమోదు చేయిస్తామని హోలిమెరి (హిట్స్)విద్యాసంస్థల చైర్మన్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి హిట్స్ బిఈడిఅండ్‌డైట్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉన్నత విద్యను అందించాలన్న సదుద్దేశంతో 2001 వ సంవత్సరంలో ఇక్కడ హిట్స్ కళాశాలను ప్రారంభించామని తెలిపారు. అయితే 2013లో కళాశాల ప్రిన్సిపల్‌గా నియమితులైన జీవన్ అనేవ్యక్తి తమను నమ్మించి కళాశాలలో బిఈడి, డైట్‌లో చదువుతున్న విద్యార్థుల వద్దనుండి నగదు రూపేణ. ఫోన్‌ఫేల ద్వారా ఫీజులకు సంబందించిన డబ్బులను వసూలుచేసి రికార్డుల్లో నమోదు చేయకుండా విద్యార్థులకు సరియైన రశీదులు ఇవ్వకపోగా బుక్క చిట్టీలు ఇచ్చి సొంత ఖర్చులకు వాడుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో బ్యాంకులో జమచేసిన విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ లైబ్రెరియన్ వెంకటేశంతో కలిసి ట్యాంపరింగ్ చేసి డ్రామాలు ఆడారని ఆరోపించారు. నమ్మకస్తుడనుకున్న ప్రిన్సిపల్ జీవన్ అక్రమాలపై అనుమానం వచ్చి తాను నిలదీయగా అతని బ్యాగులో రూ.20 లక్షలు దొరికాయని, వాటిని రీకవరీ చేశామన్నారు. 20.22 సంవత్సరంలో బిఈడి, డైట్ విద్యార్థులకు చెందిన రూ.39 లక్షల, 20 వేల, 9 వందలకు చెందిన లెక్కలు కావాలని అడిగితే తన పైనే దాడీచేసేందుకు ప్రయత్నించాడని ఆరోపించారు. ఇట్టి డబ్బులను నెలరోజుల్లోనే చెల్లిస్తానని గత ప్రిన్సిపల్ తన స్వహస్తాలతో పత్రాలను వ్రాసి ఇచ్చారని తెలిపారు. ఫీజులు చెల్లించిన ప్రతి విద్యార్థికి సర్టిపికెట్లు తప్పకుండా ఇస్తామని, తనను మోసం చేసి, తన విద్యాసంస్థను అప్రతిష్ఠపాలు చేసిన సదరు వ్యక్తులపై కఠిన చర్యలకు పిర్యాదు చేస్తామని వివరించారు. ఇది ఇలా ఉండగా కళాశాలలో బిఈడి, డైట్ పూర్తిచేసిన విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లు అందజేశారు.

# అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారించాలి : బిజెపి



అంగన్‌వాడీలకు మద్దతు తెలుపుతున్న బీజేపీ నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, తదితరులు

**షాద్‌నగర్, సెప్టెంబర్ 23, (ప్రభాతవార్త) :** గత 13 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలని అంగన్వాడీ టీచర్లు ఆయాలు దీక్షలు, ధర్నాలు చేస్తున్నారని వారికి సరియైన న్యాయం చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీవర్దన్‌రెడ్డి అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణ ముందు ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలకు మద్దతుగా బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీవర్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవర్దన్‌రెడ్డి మాట్లాడుతూ... పసిపిల్లలకు వీళ్ల చేసే సేవకు జీతంతో వెలకట్టలేనిదని, వాళ్లను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. టీచర్లకు కనీస వేతనం 26 వేలు, ఆయాలకు 16 వేలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు, ఆయాలకు 5 లక్షలుగా అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని ఆయన అన్నారు. అనేక రాష్ట్రాలలో అక్కడికి పరిస్థితులకు అనుకూలంగా జీతాలు ఇస్తున్నారని, మరి ఈ రాష్ట్రంలో ప్రభుత్వం కనీస వేతనం ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. సకల జనుల సమ్మెతో తెచ్చుకున్న తెలంగాణలో అసలు సమ్మెలే ఉండవద్ద అన్న కేసీఆర్ మరి నిన్న మొన్నటి దాకా గ్రామ పంచాయతీ సెక్రటరీలు సమ్మె చేశారు. ఆర్టీసీ సమ్మె చేశారు. ఇప్పుడు అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారు. ఎందుకు జరుగుతున్నాయని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఈశ్వర్‌నాయక్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జయగౌడ్, నాగజ్యోతి, పద్మ, పుష్ప, రత్నమ్మ, ఇందిరా, లక్ష్మీ, తులసి, బీజేపీ నాయకులు చెట్ల వెంకటేష్, మురళీ, సీఐటీయూ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం పి. శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ విద్యార్థులకు గుడ్లు పంపిణీ



**శంషాబాద్ సెప్టెంబర్23, ప్రభాతవార్త :** శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని అంగన్‌వాడీ విద్యార్థులకు కోనమోల భారతమ్మ నరసింహ కోడిగుండ్లను పంపిణీ చేశారు. శనివారం చిన్నారి బాలబాలికలకు పౌష్టిక ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా కోనమోల భారతమ్మ మాట్లాడుతూ...ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని క్రమం తప్పకుండా తీనిపించాలని సూచించారు. ఈ సమయంలో చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తేనే వారిలో శారీరకంగా మానసికంగా మంచి ఎదుగుదల ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఆర్యోగవంతులుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌తో పాటు వార్డు ఆఫీసర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**కీసర, సెప్టెంబరు23, ప్రభాతవార్తః** దమ్మాయిగూడ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మున్సిపల్ ఛైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని వివిద వార్డులలో అవసరం ఉన్న చోట 3వ వైర్, కొత్త స్దంబాలను హెచ్ఎండిఏ నిధులు 3 కోట్ల 7 లక్షలతో వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య, వైస్ ఛైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ మోర మోనిక నరహరిరెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు, బీఆర్ఎస్ నాయకులు రామారం కార్తీక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వివిధ వార్డులలో స్తంబాలు వేయిస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

# లైంగిక వేధింపు నివారణ చట్టం-2013పై వర్క్‌షాపు
### -నల్సార్‌లో జరిగిన ఒక రోజు వర్క్‌షాపు

**శామీర్‌పేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త** నల్సార్ లా యూనివర్సిటీలో లైంగిక వేధింపుల నివారణ చట్టం-2013పై వర్క్‌షాపు జరిగింది. శనివారం శామీర్‌పేటలోని నల్సార్ లాయూనివర్సిటీలోని ఆడిటోరియంలో ఒక రోజు పాటు వర్క్‌షాపును నిర్వహించారు. ఈ వర్క్‌షాపును నల్సార్‌లోన డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ దాని విద్యార్థి హెచ్‌ఆర్ క్లబ్ హరిజోన్స్ కలిసి నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి మాట్లాడుతూ పనిచేసే చోట మహిళల హక్కులకు ఆత్మగౌరవానికి రక్షణ ఇచ్చే ఈ చట్టం మీద అవగాహన పొందాలని సూచించారు. లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013 (పోష్ 2013చట్టం) అనేది అందరికి సురక్షితమైన వేధింపులు లేని కార్యాలయాలను లేక పని స్థలాలను రూపొందించే లక్ష్యంతో రూపొందించబడిన ఒక విలువైన చట్టం అని అన్నారు. ఈ చట్టం లైంగిక వేధింపులను నిర్వచిస్తుందని, దాని నివారణ, నిషేధం, పరిష్కార విధానాలను నిర్దేశిస్తుందన్నారు. పోష్ 2013చట్టం చట్టపరమైన అంశాలపై అవగాహనను పెంపొందించటానికి వర్క్‌షాపు రూపొందించబడిందన్నారు. ఈ చట్టం అమలులో కంపెనీల చట్టపరమైన బాధ్యతలు, అటువంటి సంస్థలతో దాని ఆచరణాత్మక అమలులో ఉన్న సవాళ్లు మొదలైన వాటిని ఈ వర్క్‌షాపులో లోతైన కేస్ స్టడీస్ ద్వారా వివరించారు. ఈ వర్క్‌షాపులో 400మంది పారిశ్రామిక సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు. నల్సార్‌లోని ప్రొఫెసర్ ఎమిరాటస్, ప్రొఫెసర్ అమితదండ, న్యాయవాది మానవహక్కుల కార్యకర్తగా పనిచేస్తున్న వసుదా నాగరాజ్, ఉమెన్ ఎట్ వర్క్ స్వచ్ఛంధ సంస్థ నుంచి మధుజిత్‌సింగ్, భావన అరోరా పాల్గొని వర్క్‌షాపులో చట్టానికి సంబంచిన అనేక అంశాలపై వివరించారు. దీనిలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి, వర్క్‌షాపుకు ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. పనిచేసే చోట మహిళల హక్కులకు ఆత్మగౌరవానికి రక్షణ ఇచ్చే ఈ చట్టం మీద అవగాహన పొందాలని సూచించారు.

## లంబోదరుని సన్నిధిలో అన్నదానం



అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు

**శంషాబాద్ సెప్టెంబర్23, ప్రభాతవార్త :** పార్వతిదేవి ఆబీష్ట, ముద్దుల తనయుడు వినాయకుడు గడిచిన ఆరు రోజులుగా నిత్యపూజలందుకుంటున్నాడు. విభిన్న రూపాలలో కొలువు తీరిన వినాయకులు అనునిత్యం తీరొక్క పువ్వులతో, రోజుక్క నైవేద్యంతో ప్రత్యేక పూజలందుకుంటున్నాడు. శనివారం బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో కమిటీ హాల్ భవనంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు అన్నదానం చేసి స్వామివారి కృపకు పాత్రులైయారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ...అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆనాథలా ఆకలి దప్పులు తీరిస్తే తమ జీవితం పునీతమై పుర్వజన్మ సుకృతమవుతుందని అన్నారు. అనంతరం పలువురి అథితులను సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ,బస్తీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
### -జిల్లా కార్యదర్శి భారతి



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి భారతి

**కోడంగల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని జిల్లా కార్యదర్శి భారతి డిమాండ్ చేశారు. శనివారం కోడంగల్ అంగనవాడీ ప్రాజెక్టులో నిర్వహించిన సమ్మెకు ఆమే హజరయ్యారు. ఈ సందర్భంగా భారతీ మాట్లాడుతూ రిటైర్మెంటు బెనిపిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న అంగన్‌వాడీ బిల్డింగులను వెంటనే నిర్మాణం చేపట్టెలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేవరకు తమ పోరాటం ఆగదని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు తాలుకా సెక్రెటరి నవనీత, ఉపాధ్యాక్షురాలు శివనీల, టీచర్లు జయమ్మ, వినోద, వెంకటమ్మ, రత్నాబాయి, హెల్పర్లు జ్యోతి, ఆనందమ్మ, కిష్టమ్మ, రాములమ్మ, ఇట్టి కార్యక్రమానికి సిఐటియు ఉపాద్యాక్షులు చంద్రయ్య మద్దతు తెలిపారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా
### -సీనియర్ నాయకులు, న్యాయవాది ఎల్లారెడ్డి



మాట్లాడుతున్న న్యాయవాది ఎల్లారెడ్డి

**పెద్దేముల్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** మండల కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన తాను అండగా ఉంటానని ఆ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది ఎల్లారెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండలంలోని రుక్మాపూర్, రెగొండి, కొండాపూర్, మదనంతాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమీటీ అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ హామీల అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. డబుల్‌బెడ్ రూంఇండ్లు, రుణమాఫీ, నిరుద్యోగ భృతి, కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని చెప్పిన కేసిఆర్ సర్కార్ వాటి ఊసెత్తడం లేదని విమర్శించారు. ప్రజాధనాన్ని లూఠి చేస్తు కుటుంబ పాలనను కొనసాగిస్తున్న కేసిఆర్ సర్కార్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొరుకుంటున్నారని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కార్యకర్తలు కలిసి కట్టుగా కృషిచేస్తే అంతిమ విజయం తమదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు లొంక నర్సిములు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్ కుమార్ గుప్తా, బీసీ సెల్ అధ్యక్షులు బుద్దారం వెంకటయ్య, కోఆప్షన్ సభ్యులు నసీర్, సీనియర్ నాయకులు రాము నాయక్, డివై నర్సిములు, మైపూస్, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఆర్‌బీఎల్ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి
### - పార్టీ ఇంచార్జ్‌మాణిక్‌రావు ఠాక్రే సమక్షంలో కండువా కప్పుకున్న నేత



కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీనివాస్‌రెడ్డి.

**తాండూరు, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన వ్యాపారవేత్త, ఆర్‌బీఎల్ ప్యాక్టరీ సీఈఓ శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీనివాస్‌రెడ్డితో పాటు తాండూరు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్ ఢిల్లీలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు మనోహర్‌రెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్‌గా కొనసాగుతున్నారు. మనోహర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుండి పరిగి ఎమ్మెల్యే టిక్కెట్‌ను ఆశించారు. చివరి నిమిషంలో పార్టీ అధిష్టానం పరిగి బీఆర్ఎస్ టిక్కెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి కేటాయించారు. అయితే, శ్రీనివాస్‌రెడ్డి తాండూరు నుండి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రోత్సాహం ఉన్నట్లు తెలిసింది.

## శివ పార్వతి తనయున్ని భక్తి శ్రద్ధలతో కొలవాలి

**కీసర, సెప్టెంబరు23, ప్రభాతవార్తః** శివ పార్వతుల తనయున్ని భక్తి శ్రద్దలతో కొలవాలని నాగారం మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సవిత అంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిదిలోని ఈశ్వరిపురి, జిపి కాలనీలలోని గణపతులను దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



నాగారం ఈశ్వరిపురి, జిపి కాలనీలో వినాయకుని మండపం వద్ద అన్నదానం చేస్తున్న గూడూరు సవిత అంజనేయులుగౌడ్